నర్సింగ్ కౌన్సిల్ అక్రమాలపై విచారణ చేపట్టాలి

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగ జేఏసీ చైర్మన్ వెంకటేశ్ తదితరులు

కాచిగూడ, ఆగస్టు 2 : నర్సింగ్ కౌన్సిల్‌లో జరిగిన అక్రమాలకు కారు కులైన రిజిస్ట్రార్ బండ విద్యావతిపై తక్ష ణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నిరుద్యోగ జేఏసీ తెలం గాణ రాష్ట్ర చైర్మన్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంక టేశ్, సంఘం ప్రతినిధులు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లా డుతూ.. 11 ఏండ్లుగా కౌన్సిల్ రిజిస్ట్రా ర్‌గా విద్యావతి తిష్టవేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్నదని ఆరోపించారు. నర్సింగ్ కౌన్సిల్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపడుతామని మంత్రి రాజనర్సింహ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ, సాయికృష్ణ, మధు, మహేశ్, నిరంజన్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

గోల్నాక, ఆగస్టు 2 : నల్లకుంట డివి జన్ తిలక్‌నగర్‌కు చెందిన రుక్కు భాయి అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్ర చికిత్స చేయికుంది. ఈమెకు మాజీ మంత్రి హరీశ్‌రావు సిఫారసుతో సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ..25వేల విలువగల చెక్కును శుక్ర వారం గోల్నాక క్యాంపు కార్యాల యంలో బీఆర్‌ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ బాధితిరాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

• అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మల్లికార్జున నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఆగస్టు 2 : అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్, మల్లికా ర్జుననగర్‌లో రూ.80లక్షల వ్యయంతో నూత నంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను డివి జన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్లలోని అన్ని బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తు న్నట్లు తెలిపారు. పాదయాత్రల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జీహెచ్‌ఎంసీ డీఈ ప్రవీణ్, ఏఈ సౌమ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, వాటర్‌వర్క్స్ మేనేజర్ మాజిద్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్య క్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు టి.రమేశ్, కనివేట నర్సింగ్‌రావు, మిర్యాల రవీందర్, బోనం వీరబాబు, మిర్యాల శ్రీని వాస్, ఎన్.వెంకటరమణరాజు, ఉప్పు సుధా కర్,పంజాల చంద్రశేఖర్, నరహరి, ప్రసూన, సునీతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జార్ఖండ్ గవర్నర్‌కు సత్కారం

జార్ఖండ్ గవర్నర్‌గా నూతనంగా నియ మితులైన సంతోష్ గంగ్వార్‌ను శుక్రవారం ఢిల్లీలో జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ కలిసి సత్కరించారు. ఆయన వెంట రాజేంద్రకుమార్ మేవారే తదితరులు ఉన్నారు.

– అబిడ్స్, ఆగస్టు 2

బీఎస్‌ఎన్‌ఎల్ సేవలను వినియోగించుకోవాలి

ర్యాలీలో పాల్గొన్న బీఎస్‌ఎన్‌ఎల్ సీజీఎం ఏరియా–1 అధికారి ఎం.చంద్రశేఖర్, ఉద్యోగులు

చిక్కడపల్లి, ఆగస్టు 2 : బీఎస్‌ఎన్‌ఎల్ అందిస్తున్న ఉత్తమైన సేవలను ప్రజలు ప్రోత్సహించాలని, బ్రాండ్ విజిబులిటీ పెంచాలని కోరుతూ ముషీరాబాద్ బీఎస్‌ఎ న్‌ఎల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎ స్‌ఎన్‌ఎల్ సీజీఎం ఏరియా–1 అధికారి ఎం. చంద్రశేఖర్, డీజీఎం నర్సింహులు, ముషీరాబాద్ ప్రాంతీయ ఏజీఎం ఎస్. మురళీకృష్ణ మాట్లాడారు. బీఎస్‌ఎన్‌ఎల్ అందిస్తున్న అన్ని రకాల సేవలను వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగుల సంఘం హైదారాబాద్ జిల్లా అధ్య క్షుడు నర్సింగ్‌రావు, సంయుక్త కార్యదర్శి అశోక్‌కుమార్,రామకృష్ణ, అధికారులు మహే శ్వర్, ఎస్‌డీఈ రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

అన్నదానం

అషాఢ బోనాల నేపథ్యంలో శుక్ర వారం ముషీరాబాద్ పార్సిగుట్ట వద్ద ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ హాజరై పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గౌరీశంకర్ ఆలయ కమిటీ చైర్మన్ పి. శ్రీధర్‌చారి పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, ఆగస్టు 2

సన్మానం

చిక్కడపల్లి, ఆగస్టు 2 : తూనికలు కొల తల శాఖ హైదరాబాద్ జిల్లా రీజినల్ కంట్రో లర్ కె.శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సభ శుక్ర వారం గాంధీనగర్‌లోని ఆ శాఖ ప్రధాన కార్యాయలంలో నిర్వహించారు. స్టేట్ అసి స్టెంట్ కంట్రోలర్ ఎస్.రాజేశ్వర్, రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ జగన్మోహన్‌రెడ్డి, హైదారాబాద్ జిల్లా కంట్రోలర్ శివానంద్ తది తర అధికారులు హాజరై శ్రీనివాస్‌ను సన్మా నించారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం గాంధీ భవన్‌లో నివాళులర్పిం చారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్య క్షుడు కుమార్‌రావు, లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ చైర్మన్ ప్రేమలత అగర్వాల్, టీపీసీసీ కార్య దర్శి మణిలాల్‌షా, పురుషోత్తంగుప్తా, శ్రీని వాస్‌రెడ్డి తదితరులు పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

– అబిడ్స్, ఆగస్టు 2

పిల్లలకు వ్యాక్సినేషన్

కాచిగూడ,ఆగస్టు 2: పిల్లలకు వ్యాధులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. మెదడు వాపు, పోలియో నివార ణకు నింబోలిఅడ్డాలోని లాల్‌బహదూర్ పాఠశాలలో 9–12 నెలల చిన్నారులకు మొదటి డోస్,16–24 నెలల చిన్నారులకు రెండో డోస్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని శుక్రవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఎస్పీహెచ్‌ఓ సాయిబాబా, డాక్టర్ మనోజ్ రెడ్డి, ఇందిరా, రాధ, సబిత పాల్గొన్నారు.

నవజాత శిశువును రక్షించిన 108 సిబ్బంది

కార్వాన్, ఆగస్టు2 : నెలలు నిండకుండా పుట్టిన ఓ శిశు వును108 సిబ్బంది రక్షించారు. ఆఫ్రిన్ బేగం అనే మహిళ నయాపూల్‌లోని ప్రభుత్వ ప్రసూతి దవఖానలో శుక్ర వారం తెల్లవారుజామున నెలలు నిండని ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అయితే పుట్టిన శిశువు శ్వాస తీసుకోలేక ఇబ్బంది పడుతున్నట్లు గుర్తిం చిన వైద్యులు నీలోఫర్ దవాఖా నకు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో 108 వాహనంలోని ఈఎన్ టీగా ఉన్న తాజుద్దీన్108 వాహనంలో శిశువుకు సీపీ ఆర్ చేసుకుంటూ నీలోఫర్ దవానకు క్షేమంగా తరలిం చగా అక్కడి వైద్యులు శిశు వును తమ ఆధీనంలోకి తీసు కొని శిశువును రక్షించిన ఈఎ న్‌టీ, పైలెట్ సురేశ్‌ను అభి నందించారు.

ప్రతి ఫ్రై డేను డ్రై డేగా పాటించండి

జైస్వాల్ గార్డెన్‌లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఏఎంహెచ్‌వో హేమలత

అంబర్‌పేట, ఆగస్టు 2 : ప్రజలు ప్రతి శుక్ర వారం(ఫ్రైడే)ను డ్రై డే గా పాటించాలని నల్ల కుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వ ర్యంలో నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగ ర్‌లో దోమల పై అవగాహన కల్పించేందుకు ఫ్రైడే ఈజ్ ఏ డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ అర్బన్ మలేరియా డిపార్ట్‌మెంట్ సిబ్బదితో కలిసి కార్పొరేటర్ బస్తీల్లో దోమలపై ప్రజలు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఈఎఫ్‌ఏ కిషన్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

జైస్వాల్‌గార్డెన్‌లో..

గోల్నాక, ఆగస్టు 2 : గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులు ఫ్రైడే.. డ్రై డే పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. శుక్రవారం జైస్వాల్ గార్డెన్ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ అధ్యక్షతన నిర్వ హించిన ఈ కార్యక్రమానికి ఏఎంహెచ్‌వో హేమలత హాజరై... వ్యక్తి గత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచిం చారు. జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ అధికా రులు అంబిక, వెంకటయ్య, కాలనీ ప్రతిని ధులు రామాగౌడ్, ప్రసన్నాంజనేయులు తది తరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర అధ్యక్షుడు పీ రంగారావు

ముషీరాబాద్, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తు న్నట్లు సీపీఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర అధ్యక్షుడు పీ రంగారావు తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎస్టీ, ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీ రాంచందర్, రంగయ్య, కె.రమ, ఎం. హన్మేష్, ఎస్‌ఎల్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రేపు సంగీత కార్యక్రమం

బ్రోచర్ విడుదల చేస్తున్న ఎల్వీ చెన్నారావు తదితరులు

చిక్కడపల్లి, ఆగస్టు 2 : జాతీయ వాయిద్య కళాకా రుల సంఘం ఆధ్వ ర్యంలో పద్మవిభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ 94వ జయంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంగీత కార్యక్రమం నిర్వ హిస్తున్నామని ఆ సంఘం జాతీయ అధ్య క్షుడు ఎల్వీ చెన్నారావు తెలిపారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన సుప్రసిద్ధ కర్ణాటక శాస్త్రీయ సంగీత విద్వాం సులు కళారత్న డీవీ మోహనకృష్ణ, ప్రముఖ డాక్టర్ రంగయ్యతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్క రించారు. సంగీత కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మల్కాజి గిరి ఎంపీ ఈటెల రాజేందర్, హైకోర్టు జడ్జి జస్టిస్ రాధారాణి తదితరులు హాజరు కాను న్నట్లు తెలిపారు.

నానల్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

నానల్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ నసీరుద్దీన్

మెహిదీపట్నం, ఆగస్టు 2 : ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్ చౌరస్తాలో గోషామ హల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, టోలిచౌకి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్,జీహెచ్‌ఎంసీ సర్కిల్– 13 ఈఈ వెంకట శేషయ్య, డీఈఈ రామకృష్ణతో కలిసి ఆయన పర్యటించారు. చౌరస్తాలో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిం చాలన్నారు. ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, డివైడర్ల ఏర్పాటు తదితర పనులపై చర్చించారు.

క్రమశిక్షణతోనే మంచి భవిష్యత్

విజయనగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

సుల్తాన్‌బజార్/ మెహిదీప ట్నం, ఆగస్టు 2 : క్రమశిక్షణతో మెలిగిన వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తా రని హుమాయున్‌నగర్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా నాట్య మండలి నగర కమిటీ అధ్వర్యంలో విజయనగర్ కాలనీ ప్రభుత్వ హైస్కూల్‌లో డ్రగ్స్ విని యోగం, మత్తు పదార్థాల అల వాటు వల్ల మనకు కలిగే నష్టాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ ప్రతి విద్యార్థి చెడు అలవా ట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకర వాతావ రణంలో సాగాలని సూచించారు. హెచ్‌ఎం క్రిష్ణమూర్తి, ప్రజానాట్య మండలి సహాయ కార్యదర్శి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

రహీంపురా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసిన దళిత నాయకులు

అబిడ్స్, ఆగస్టు 2 : ఎస్సీ వర్గీక రణకు మద్దతుగా సుప్రీంకోర్టు తీర్పు రావడం సంతోషకరమని మంగళ్‌హాట్ కార్పొరేటర్ ఎం. శశి కళ కృష్ణ అన్నారు. మంగళ్‌హాట్ డివిజన్ దళిత మోర్చా అధ్యక్షుడు వి. పాండు ఆధ్వర్యంలో రహీం పురా అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించి ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా ఉపా ధ్యక్షుడు నరహరి, రవీందర్‌సింగ్, జేడీ నితిన్, రాజ్‌కుమార్, సురేష్‌సింగ్, బంటి గౌడ్, చిన్నా ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, అక్షయ్ షిండే, శ్రీమంత కాంబ్లే, సుదర్శన్, శేఖర్ మాదిగ, నితిన్‌రాజ్, సంజు కుమార్, ప్రకాశ్ రావు, హరినాథ్ పాల్గొన్నారు.

లంగర్‌హౌస్ డివిజన్‌లో..

బాపూనగర్ సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూజగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెహిదీపట్నం : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునేపథ్యంతో శుక్రవారం లంగర్‌హౌస్ డివి జన్ ఎమ్మార్పీఎస్ నాయ కులు బాపూనగర్ సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబే ద్కర్, బాబూజగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద సంబురాలు నిర్వహించుకున్నారు. కార్యక్ర మంలో నాయకులు నవీన్, జెన్న సుధాకర్, మాతంగి రమేశ్, జ్ఞానేశ్వర్, మహేశ్ తది తరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

చిక్కడపల్లి,ఆగస్టు 2 : బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బ్రాహ్మ ణుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్‌లో బ్రాహ్మణ పరిషత్ నిధులు కేటాయించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో బీర్ల అయిలయ్యను శుక్ర వారం ఆ సంఘం సమాఖ్య ప్రాంతీ య కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు కలిసి సత్కరించారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి

కాచిగూడ, ఆగస్టు 2 : పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని యువ కుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివ రాల ప్రకారం.. గుర్తుతెలియని యువ కుడు శనివారం ఉందానగర్–జూకల్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుం డగా అదే సమయంలో గుర్తుతెలి యని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదే హాన్ని ఉస్మానియా దవాఖానకు తర లించారు. మృతుడి ఒంటిపై గోధుమ రంగు చొక్కా, తెలుపు రంగు ప్యాంట్ ధరించి. ఎత్తు 5.6 ఉన్నట్లు తెలిపారు.

మరో ఘటనలో..

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. కాచి గూడ రైల్వేహెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(60)ఉప్పుగూడ–యాకుత్ పుర రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటు తుండగా రైలు ఢీకొనడంతో అక్కడిక క్కడే మృతి చెందాడు. రైల్వే పోలీ సులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. వీరి వివ రాలకు 9948695948లో సంప్ర దించాలని కోరారు.

ఫుట్‌పాత్‌పై వృద్ధుడు..

ఫుట్‌పాత్‌పై వృద్ధుడు మృతిచెందా డు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలి యని వృద్ధుడు(65)చాదర్‌ఘాట్ లోని ఎంసీహెచ్ క్వార్టర్స్ సమీపం లోని బస్‌స్టాప్ ఫుట్‌పాత్‌పై అనారో గ్యంతో మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మా ర్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించా రు. వివరాలకు 8712660542 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

• కార్మికశాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య

దుర్గా నల్లపోచమ్మ అమ్మవారి పూజల్లో పాల్గొన్న కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్, అధికారులు

చిక్కడపల్లి, ఆగస్టు 2 : తెలంగాణ సం స్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు నిలుస్తాయని కార్మికశాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయం ప్రాంగ ణంలోని శ్రీ దుర్గా నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయంలో బోనాల ఉత్సవాలను నిర్వ హించారు. కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ డాక్టర్ ఇ. గంగాధర్, జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కమిషనర్ శ్యామ్ సుందర్‌రెడ్డి, నగర సంయుక్త కమిషనర్ సునీత తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. డిప్యూటీ లేబర్ కమిషనర్లు శ్యామ్‌సుందర్‌రాజు, శ్రీని వాస్‌గౌడ్,ప్రమోద్‌రెడ్డి, నీలమ్మ, రాజేంద్రప్ర సాద్, చంద్రశేఖర్‌గౌడ్, అస్టిసెంట్ లేబర్ కమి షనర్లు సత్యనారాయణరెడ్డి, జస్సన్, వెంకట్ రెడ్డి, ఉద్యోగులు సుధీర్, శేఖర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌వర్క్స్ కార్యాలయంలో..

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని వాటర్‌వర్క్స్ కార్యాలయంలో శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్ర వారం బోనాలను నిర్వహించారు. కార్పొటర్ ఎ.పావని వినయ్‌కుమార్, జలమండలి జన రల్ మేనేజర్ రామకృష్ణ, సీఈజీఎం ప్రభు, డీజీఎం కార్తిక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్ బీజేపీ నాయకుడు వినయ్‌కుమార్ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బీజేపీ నాయకులు శ్రీకాంత్, పి. నర్సింగ్‌రావు, సురేంద్, ఉమేశ్ పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ

గోల్నాక కనకదుర్గమ్మ ఆలయంలో మారు బోనం

గోల్నాక : డివిజన్‌లోని కనకదుర్గమ్మ బంగారు మైసమ్మ ఆలయంలో శుక్రవారం మారు బోనం నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్‌ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ హాజరై అమ్మవారికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సోమేశ్, రాంచందర్, నర్సింగ్‌యాదవ్, గోపాల్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బీఆర్‌ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్

కోఠి డీఎంహెచ్‌ఎస్‌లో..

కోఠి డీఎంహెచ్‌ఎస్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న వైద్య అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు

సుల్తాన్‌బజార్ : కోఠిలోని డీఎంహెచ్‌ఎస్ ప్రాంగణంలోని రేణుకా ఎల్లమ్మ దేవాల యంలో శుక్రవారం టీఎన్జీఓ డీఎంహెచ్‌ఎస్ యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్ ఆధ్వ ర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. డీఎంఈ ఎన్.వాణి, డీహెచ్ డాక్టర్ రవీంద్ర నాయక్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, శ్రీని వాస్, ఎంబీ కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

అండర్–18 టెన్నిస్ డబుల్స్‌లో సాయిఅనన్య జోడికి టైటిల్

అంబర్‌పేట, ఆగస్టు 2 : న్యూఢిల్లీ ఖేరా, గఢీలో గల ది బైద్యనాథ్ ప్రసాద్ టెన్నిస్ అకాడమీలో జరిగిన చాంపియన్‌షిప్ సిరీస్–7, నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్ అండర్–18 డబుల్స్‌లో నల్లకుంటకు చెందిన సాయి అనన్య జోడి విజేతగా నిలించింది. తెలంగాణకు చెందిన నీలాక్షితో కలిసి వాణి బన్సల్, ద్యుతీజైన్ జోడీని ఓడిం చారు. శుక్రవారం జరిగిన ఈ టోర్న మెంట్‌లో విజేతలకు నిర్వాహకులు మెమొంటో, సర్టిఫికెట్లను అందజే శారు. ఇక్కడే జరిగిన సింగిల్స్ టోర్న మెంట్‌లో సాయి అనన్య వారణాసి రన్నర్‌గా నిలిచింది.

గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో పూజలు

గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం చైర్మ న్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్‌తో పాటు మాజీ చైర్మన్ ఆరెళ్ల జగదీశ్‌యా దవ్ పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆది వారం జరిగే తొమ్మిదో పూజతో బోనా లు ముగుస్తాయని అన్నారు. ఆషాఢ బోనాలకు అందరి సహకారం మ రువలేనిదని ఆయన పేర్కొన్నారు.

– మెహిదీపట్నం, ఆగస్టు 2

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఆగస్టు 2: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏడీఈ తెలిపారు.

ఉదయం 10నుంచి 1.30 గంటల వరకు

దయార మార్కెట్, ఆజామాబాద్, మూన్ కెఫ్ ఫీడర్ పరిధిలోని నెహ్రూనగర్, క్రిష్ణనగర్, గోల్నాక చర్చ్, డిమార్ట్, దాయార మార్కెట్, రిసాల, సాగర్‌లాల్, హరినగర్, అచ్యుత్‌రెడ్డి, రాంనగర్ గుండు, విద్యానగర్ పోస్టాఫీసు, శ్రీరాంనగర్, మూన్ కేఫ్, హెరిటేజ్ ఫ్రెస్, అ చ్చయ్యనగర్‌లలో విద్యుత్ నిలిపివేస్తారు.

11.30 నుంచి ఒంటి గంట వరకు..

చిక్కడపల్లి, బాపూనగర్, శాస్త్రీనగర్, ప్రేమ్ నగర్ ఫీడర్ల పరిధిలోని ఉమాగార్డెన్, వెంకటే శ్వరస్వామిగుడి, బాపూనగర్, ఒవైసీ నగర్, నెక్లెస్ హోటల్, మోహన్‌నగర్, శాస్త్రీనగర్, రాంనగర్, జెమిని కాలనీ, ప్రేమ్‌నగర్, పటేల్ నగర్, సీసీష్రాఫ్ ఆస్పత్రి, భూమన్న గల్లి, రా జేంద్రనగర్ కాలనీలలో విద్యుత్ ఉండదు .

ఆసిఫ్‌నగర్ పరిధిలో..

మెహిదీపట్నం : ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు సీబీడీ ఏడీ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి 12 గంటల వరకు..

అరవింద్ నగర్, సమతా కాలనీ, అజీజ్ బాగ్, రాహుల్ కాలనీ, రెయిన్‌బో అపార్టు మెంట్స్,

12 నుంచి 2గంటల వరకు..

ప్రోఆగ్రో సీడ్స్, సూర్యనగర్, ఛాబ్రా ఎన్ క్లేవ్, మహబూబ్ గార్డెన్స్, రాహుల్, ఆడమ్స్, అరుణకాలనీ, జమాలి కుంట, నదీం, గ్రామ ర్, ఫైలట్ పీటీ, గోల్డెన్ ప్యాలెస్ ప్రాంతాలు

3 నుంచి 5 గంటల వరకు..

ఆదిత్యనగర్, సూర్యనగర్, ఛాబ్రా ఎన్ క్లేవ్, మెరాజ్ కాలనీ, ఝాన్సీ లక్ష్మీబాయి కాలనీ, మహబూబ్‌గార్డెన్, ఝాన్సీ నగర్, 7టూంబ్స్, రాఘవ, సమతా కాలనీ, కులీకు తుబ్‌షా, జమాలి కుంట, ఎండీ లైన్స్, శాతం నగర్, దుర్గానగర్‌లలో విద్యుత్ ఉండదు.

తల్లిపాలలోనే పోషకాలు..

కాచిగూడ, ఆగస్టు 2: తల్లిపాలు పట్టిం చడం ద్వారా పిల్లలకు పోషకాలు పుష్క లంగా లభిస్తాయని యూపీహెచ్‌సీ ఆర్‌హె చ్‌ఎఫ్‌డబ్ల్యూటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుద్బీ గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. శిశువుకు కనీసం ఆరు నెలల వరకు బ్రెస్ట్ ఫీడింగ్ తప్పనిసరి అని పేర్కొన్నారు. తల్లి పాలతో మధుమేహం, ఊబకాయం, తదితర రోగాల బారిన పడ కుండా కాపాడుతుందన్నారు.